# త్యాగం సహనానికి ప్రతీక బక్రీద్

16 పేజీలో



## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
త్యాగం, సహనానికి ప్రతీకగా జరుపుకొనే బక్రీద్ (ఈద్-అల్-అదా) పండుగ సందర్భంగా జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త బోధనలను పాటించాలని, సాటివారిపై దయ, కరుణ చూపాలని, ఈ పండుగ విశ్వాసం, భక్తితో జీవించాలనే గొప్ప సందేశాన్నిస్తుందని, తమకు ఉన్నదాంట్లోనే ఇతరులకు పంచిపెట్టే దాతృత్వపు స్ఫూర్తిని మానవాళికి చాటి చెపుతుందని




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 17, జూన్ 2024 | 16 పేజీలు




# మేడారం పూజారుల దుస్తుల్లోనూ గోల్మాల్

2పేజీలో



**ఉద్యోగం పేరుతో మహిళను మోసం చేసిన సారూ**

**పీవో సారుకు చెడ్డ పేరు తెస్తున్న అక్రమార్కుడు**

**ములుగు క్రైం, ప్రభాతవార్త :**
అత్యంత సత్యం గల తల్లులు సమ్మక్క సారలమ్మల జాతరలో ఐటిడిఏలోని ఓ కీలక అధికారి ఎంత మాత్రం పాపబీతి లేకుండా తప్పుడు లెక్కలు రాసి నిధులు నొక్కేశాడు అంటూ పలువురు బాధితులు ఆవేదన చెందుతున్న ఘటనలు ఇటీవల కాలంలో సంచలనం అవుతున్నాయి. తన పరిధిలోకి వచ్చే ఏ పనిలోనైనా దొడ్డిదారిన డబ్బు సంపాదించడమే ఆయన జీవిత ఆశయంగా మలుచుకుంటున్నాడని, ఆ సారు పేరు చెబితే చాలు ఆదివాసీ సంఘాల్లో ఛీ కొట్టే వారే తప్ప మంచి వాడిని పేరు లేనేలేదని, ఖజానాకు కాపలాదారుగా ఉండాల్సిన సదరు వ్యక్తి ఖజానాలోకి వచ్చే సొమ్ములోంచి దొడ్డి దారిన కొంత సొమ్మును తన సొంత జేబు నింపుకుంటున్నాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివాసీల అభివృద్ధి కోసం ఐటిడిఏ పరిధిలో అనేక స్కీముల కింద వచ్చే నిధుల నుంచి ఎటు వీలైతే అటు దోచుకునే స్వభావం కలిగిన ఈ పెద్ద

# ఉపాధ్యాయుల బదిలీలపై ఇంత నిర్లక్ష్యమా..?



2 లో..

- రాత్రి వేళలో వెబ్ ఆప్షన్లు
- నెట్ సెంటర్ల చుట్టూ టీచర్ల ప్రదక్షిణ
- ఇబ్బందులు పడిన పంతులు
- పీడీ అప్‌గ్రేడేషన్ బడుల ఎంపికపై అభ్యంతరాలు
- పట్టించుకోని జిల్లా విద్యాశాఖ అధికారులు

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో 2024-25న నూతన విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభమైంది. అంతకు ముందే జూన్ 6వ తేదీ నుంచి బడిబాట కొనసాగుతుంది. ఈ బడిబాట కొనసాగింపులో భాగంగా ప్రారంభమైన బడిలో ఉపాధ్యాయులు బిజీ బిజీ అయ్యారు. ఈ సమయంలో ప్రభుత్వం పదోన్నతుల, బదిలీల ప్రక్రియ చేపట్టింది. ఒకవైపు బడిబాట కొనసాగుతుండగానే గత ఏడాది బదిలీ అయిన వారిని రిలీవ్ చేయగా ఉపాధ్యాయులు ట్రాన్స్ ఫర్ అయిన బడుల్లో చేరాల్సి వచ్చింది. దీంతో ట్రాన్స్ ఫర్ అయి వచ్చిన వారితో బడిబాటను కొనసాగించేలా ప్రధానో పాధ్యాయులు చర్యలు తీసుకున్నారు.

**నెట్ సెంటర్ల చుట్టూ..**
ఉపాధ్యాయుల పదోన్నతుల, బదిలీల ప్రక్రియను ఆఫ్‌లైన్‌లో కాకుండా ఆన్‌లైన్‌లో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణ యించింది. దీంతో ఉపాధ్యాయులు నెట్ సెంటర్ల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. భర్తీ చేయాల్సిన ఖాళీలను






# అంతా కల్తీమయం...!

8 లో..



- పిల్లలు,పెద్దలు ఆశగా తినే కేక్‌లు కూడా కల్తీనే...
- కల్తీ తినుబండారాలు, కూల్‌డ్రింక్‌లు విక్రయిస్తున్నా పట్టించుకోరా..?
- చిన్నపిల్లల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోరా..?
- అక్రమంగా పాలపొడి రవాణా
- ప్రమాదకర రసాయనాలతో కేక్‌లు, స్వీట్ల తయారీ

**పరకాల-ప్రభాతవార్త:**
సర్వం కల్తీమయమవుతున్న ఈ రోజుల్లో కొన్ని పదార్థాలైనా కల్తీ లేకుండా చేస్తారనే నమ్మకం ఉండేది.కొందరు అక్రమార్కులు ధనార్జన కోసం అడ్డదారులు




# ఉపాధ్యాయుల బదిలీలపై ఇంత నిర్లక్ష్యమా..?

మొదటి పేజీ తరువాయి :

ఖాళీలను ప్రకటింపచేయడంలో..అప్‌గ్రేడేషన్ లిస్టును జారీ చేయడంలో..అప్‌గ్రేడేషన్ చేసిన బదుల ఎంపికను ఎంపిక చేయడంలో జిల్లా విద్యాశాఖ అధికారులు వ్యవహరించిన తీరుపై అసంతృప్తి వ్యక్తమవుతుంది. ముఖ్యంగా రాత్రిళ్ల వెబ్ ఆప్షన్ల ఎంపిక ప్రకటనతో ఉపాధ్యాయులు నిద్రలేని రోజులు గడపాల్సిన దుస్థితి నెలకొంది. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు పడరాని పాట్లుపడ్డారు. పదోన్నతులకు అర్హులైన వారికి జిల్లా విద్యాశాఖ నుంచి ఎటువంటి సమాచారం లేదు...వాట్సాప్ గ్రూపుల్లో ఆయా సంఘాల వారు చేసే వాట్సాప్‌లతో పరుగు..పరుగున ఆన్‌లైన్ సెంటర్లకు పరుగులు తీయడం..అక్కడికి వెళ్లి ఆప్షన్ల ప్రక్రియను పూర్తి చేసిన తెల్లవారుజామున మళ్లీ ఆప్షన్ల ఎంపిక చేసుకోవాలని మరో ఉత్తర్వులు జారీ అయ్యేవి. దీంతో ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురైనారు. ఈ రాత్రిళ్ల వెబ్ ఆప్షన్ల ఎంపిక, ఉపాధ్యాయులను నెట్ సెంటర్ల చుట్టూ తిరిగే వ్యవహరించిన తీరుపై జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉపాధ్యాయ సంఘాల వారు సరైన రీతిలో స్పందించలేకపోయారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**పీడీ అప్‌గ్రేడేషన్ స్కూళ్ల ఎంపికపై..**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో పీఈటీలను పీడీల అప్‌గ్రేడ్ చేయడం ప్రధానమైంది. అయితే పీఈటీ నుంచి పీడీల అప్‌గ్రేడేషన్ పరంగా జిల్లా విద్యాశాఖ వ్యవహరించిన తీరుపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతుంది. విద్యార్థులు తక్కువ సంఖ్యలో ఉన్నవాటితో పాటు క్రీడామైదానాలు లేని బడులను అప్‌గ్రేడ్‌కు ఎంపిక చేయడం పట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వందల సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలను, క్రీడామైదానాలు ఉన్న బడులను పీడీ అప్‌గ్రెడ్ పాఠశాలలకు ఎంపిక చేసే విధంగా సంఘాలు చొరవ తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ఇదే విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారిని సంప్రదించిన ఫలితం లేదని వాపోతున్నారు.

**అర్హులైన వారికి ముందస్తు సమాచారం అందించాలి :**

పెరుమాండ్ల సాంబమూర్తి, బీసీటీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు

తెలంగాణ ప్రభుత్వం పదోన్నతులు, బదిలీలు చేపట్టడం హర్షనీయం. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటున్న పదోన్నతుల ప్రక్రియకు ఎటువంటి ఆటంకాలు ఎదురుకాకముందే పూర్తి చేయాలి. పదోన్నతులకు సంబంధించిన లిస్టులను జారీ చేసినందున..ఆ లిస్ట్‌లో ఉన్న వారి సెల్‌ఫోన్లకు వ్యక్తిగత సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. ఈ ముందస్తు సమాచారంతో ఉపాధ్యాయులు నెట్ సెంటర్ల చుట్టూ ప్రదక్షిణ చేయడం తప్పుతుంది. అధిక సంఖ్యలో విద్యార్థులు ఉండడంతో పాటు క్రీడామైదానం ఉన్న బడులను పీడీ అప్‌గ్రెడ్ బడులుగా ఎంపిక చేయాలి. పాఠశాల స్థాయిలో విద్యార్థుల శారీరక వికాసం, మానసిక వికాసంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనందున..అప్‌గ్రెడ్ బడుల ఎంపిక సవ్యంగా జరిగేలా చూడాలి.

# మేడారం పూజారుల దుస్తుల్లోనూ గోల్మాల్

మొదటి పేజీ తరువాయి :

ఈ పెద్ద మనిషి చివరకు పవిత్ర వృత్తిలో ఉన్న పూజారుల దుస్తులు విషయంలో కూడా ఐటిడిఏను మోసం చేసి సొమ్ము చేసుకున్నాడనే ఆరోపణలు రోత పుట్టిస్తున్నాయి. అక్రమం చిన్నదైనా పెద్దదైనా దాన్ని ఖండించి తీరవలసిందేనని ఆదివాసీ సంఘాలు తెగేసి చెబుతున్నాయి. సదరు అక్రమార్కుడపై వేటు పడేదాక తాము ప్రత్యక్షంగానో పరోక్షంగానో పోరాటం చేస్తూనే ఉంటామని ప్రకటిస్తున్నాయి. చివరకు ఆ అధికారి ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి అనేకమందిని మభ్యపెడుతూ ఒక్కొక్కరి దగ్గర రూ.50వేలు వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ఒక ఆదివాసీ మహిళ వద్ద ఆమె వస్తువులు కొదవ పెట్టి తెచ్చిన రూ.50వేలు తీసుకుని ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి మోసం చేశాడని ఆయా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ విషయంపై తాము ఆ అధికారి అంత చూసేదాక విడిచి పెట్టేది లేదని కూడా ఆయా సంఘాలు నాయకులు పేర్కొంటున్నారు. ఉద్యోగ రీత్యా పెద్ద స్థాయిలో ఉన్నప్పటికి తన వక్రబుద్ధితో ఐటిడిఏ పరువును బజారుపాలు చేస్తున్నాడని వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఆదివాసీ జాతర మహా కుంభ మేళా మేడారం జాతర నిర్వహణలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయన్న దానికి చాలా సాక్ష్యాలు ఉన్నాయి. మేడారం జాతర నిర్వహణలో ప్రముఖ పాత్ర పోషించే ప్రధాన పూజారులతో కూడిన బృందానికి సాంప్రదాయ ప్రతీకగా భావించే 150 జతల దుస్తులు కావాలి. కానీ 300 జతల దుస్తులు అందజేసినట్లు తప్పుడు లెక్కలు రాసి నిధులు కాజేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అక్రమార్జనకు మరిగిన ఈ సారు ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని 300ల మందికి ఆదివాసీ సాంప్రదాయ ప్రత్యేక దస్తులు అందజేసినట్లు నమ్మించగలిగారని, పూజారుల విషయంలోనూ మోసం చేయడంపై ఆదివాసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**-ఐటిడిఏలో టెంట్ హౌస్ దందా**

టెంట్ హౌస్ యజమానితో అంటకాగుతున్న ఈ పెద్ద సారు, ఐటిడిఏ పరిధిలో కార్యం ఏదైనా ఆయనే గుత్తేదారి అవతారం ఎత్తుతున్నాడని, ఇద్దరు కలిసి అంచనాలకు మించి బిల్లులు కొల్లగొట్టారని ఐటిడిఏలో పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మేడారం జాతర నిర్వహణలో టెంట్ హౌస్ నిర్వహణ బాధ్యత అవకాశాలు ఇవ్వకుండా తన స్వార్థం కోసం ఓ గుత్తేదారుతో చేతులు కలిపి ఐటిడిఏ సొమ్మును లక్షల రూపాయల మేర కొల్లగొట్టాడని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. తమకు దక్కాల్సిన అవకాశాలను ఇతరులకు అమ్ముకుని దొడ్డిదారిన సొమ్ము చేసుకుంటున్నాడని విమర్శిస్తున్నాయి. ఐటిడిఏ పరిధిలో ఎంత అవినీతిమయంగా ఉందో తెలియజేయడానికి చిన్న ఉదాహరణ ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో ఉన్న కొమరం భీం విగ్రహం నిర్మాణం చూస్తే ఇట్టే అర్థం అవుతుంది. విగ్రహ నిర్మాణంలోను కమిషన్‌లకు కక్కుర్తి పడినాసిరకంగా నిర్మించారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టు అధికారిపైనే ఆదివాసీలు ఆశలు పెట్టుకున్నారు. అనేక శాఖలలో మకిలీ పట్టిన అవినీతి అధికారుల భరతం పట్టి ఆదివాసీల అభివృద్ధికి వచ్చిన నిధులు సక్రమంగా ఉపయోగపడేలా ఆ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఖజానా కావల అధికారి జరిపిన ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ చేపడితే అనేక విషయాలు వెలుగులోకి వస్తాయని గిరిజనులు అంటున్నారు.

## సహజ వనరులను సంరక్షించుకుందాం : గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ

చౌటుప్పల్, జూన్ 16 ప్రభాతవార్త

సహజ వనరులను సంరక్షించుకుందామని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యానాల ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య రాజు అన్నారు. చౌటుప్పల్ మండల గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల కార్యవర్గ సమావేశం సంధ్య అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సహజ వనరులను సంరక్షించుకుందామంటూ సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత బట్టలను ధరించి ప్రతినిత్యం మొక్కలను నాటి సంరక్షించుకుందామన్నారు. వర్షపు నీటిని ఇంకుడు గుంతల్లోకి మల్లించి భూగర్భ జలాలను పెంచుకునేలా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గించాలని, కుటీర పరి శ్రమలు ప్రోత్సహించాలని, స్వదేశీ, స్వాలంబన, స్వాభిమానంతో జీవించా లన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవిబి. కృష్ణారావు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత, ఉపాధ్యక్షురాలు బొబ్బిళ్ల సంధ్య, ప్రతినిధులు యానాల రాధిక, శోభారాణి, నీరజ, రాధిక, జయశ్రీ, సింగిరెడ్డి రజిత, స్వప్న, సువర్ణ, సంధ్య, లక్ష్మీ, మంజు, మమత, పుష్ప, కీర్తన, జయ, రూప తదితరులున్నారు.



## అడక్కసిని తొలగించి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

: బోయ రాములు

చౌటుప్పల్, జూన్ 16 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న పదోన్నతులు, బదిలీలు చేపట్టా లని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యించడం పట్ల ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు హర్షం వ్యక్తం చేశారు. దీని మూలంగా ప్రమోషన్లల్లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. పదోన్నతికి అడ్డంకిగా మారిన జిఓ నెం.2లో ఉన్నటువంటి అడక్కసి అనే పదాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తొలగించి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లల్లో అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

## విద్యుత్ ప్రమాదంలో ఆపరేటర్ మృతి

నేరేడుచర్ల జూన్ 16 ప్రభాతవార్త





రైతు పొలంలో విద్యుత్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగలడంతో ఆపరేటర్ మృతి చెందిన సంఘటన నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం తాళ్లమల్కాపురం గ్రామానికి చెందిన మండవ నాగేశ్వరరావు (44) గరిడేపల్లి మండలం గడ్డిపల్లి సబ్ స్టేషన్‌లో విద్యుత్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తూ నేరేడుచర్ల పట్టణంలో నివసిస్తున్నా న్నారు. ఆదివారం అత్తగారి ఊరైన కల్లూరు గ్రామంలో తెలిసిన రైతు పొలంలో ప్రైవేట్ వర్క్ చేసేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ షాక్‌తో అక్కడికక్క డే మృతి చెందారు. సంఘటన స్థలా నికి నేరేడుచర్ల పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టంకు తరలించి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బొలేరో వాహనం ఢీ కొని మహిళ మృతి

-చిన్నారికి గాయాలు

**వేములపల్లి ప్రభాతవార్త:**





బొలేరో వాహనం ఢీకొని మహిళ మృతి చెందగా చిన్నారికి గాయాలు అయిన సంఘటన ఆదివారం వేములపల్లి మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ దాచేపల్లి విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండల కేంద్రంలోని ఎన్ఎస్పి క్యాంపుకు చెందిన మల్లికంటి కలమ్మ, కళావతి తన కూతురి కుమార్తె(మనవరాలు) ఐషును ఎత్తుకొని ఎన్ఎస్పి క్యాంపు నుంచి వేములపల్లికి అద్దంకి-నార్కట్ పల్లి రోడ్డు వెంబడి నడుచుకుంటూ వస్తుండగా టీఎస్ 05 యూఎఫ్ 6282 నెంబర్ గల బొలేరో వాహనం అతివేగంగా వచ్చి వెనుక నుండి ఢీకొనడంతో కలమ్మ తలకు, కాళ్లకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. మనవరాలు ఐషు తలకి, శరీర భాగాలకు తీవ్ర గాయాలు అవ్వడంతో ఇక్కడే ఉన్న మల్లికట్టి మహేష్ కుమార్, నార్ల కంటి సుధాకర్‌లు కళావతి భర్త మల్లికంటి సంపత్‌కు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న సంపత్ గాయాలతో రక్తపు మడుగులో పడి ఉన్న తన భార్య కలమ్మయను, మనవరాలు ఐషులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న సమయంలో కలమ్మ-కళావతి ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందడం జరిగింది. మనవరాలు ఐషును మెరుగైన వైద్యం నిమిత్తం మిర్యాలగూడలోని స్థారన హాస్పిటల్‌కి తరలించారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు వాహనాన్ని అజాగ్రత్తగా అతివేగంగా వాహనాన్ని నడిపి కళావతి మృతికి కారణమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, బాపట్ల జిల్లా, బల్లికురవ మండలం, కూకట్లపల్లి గ్రామానికి చెందిన తాళ్ల అంజిరెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## స్థానిక వనరులను సద్వినియోగం చేసుకోవాలి

### : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, జూన్ 16 ప్రభాతవార్త

స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. లక్కారం స్టేజి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్లప్ప ఎసి లాడ్జీని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎల్లప్ప హోటల్ ఈ ప్రాంత ప్రజలకు గత నలుగు దశాబ్దా లుగా సుపరిచితమన్నారు. నూతనంగా లాడ్జీని ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, రామాలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, చెరుకు లింగస్వామి, కానుగు శేఖర్, నిర్వాహకులు గట్టు ఎల్లయ్య, జానయ్య తదితరులున్నారు

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట ఏది..?

**-ప్రమాదాలు జరుగుతున్నా కానీ పట్టింపే లేదు..**

**-బిజేపి మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి**

*కాటారం, జూన్ 16, ప్రభాతవార్త*



కాటారం మండలంలో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుందని, ట్రాక్టర్ డ్రైవర్‌లను మైనర్ బాలురని పెట్టి అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగిస్తున్నారని బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి ఆదివారం ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..వేగ నియంత్రణ లేకుండా అధిక వేగంతో ట్రాక్టర్‌లు నడుపడం మూలంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అభివృద్ధి పనుల మాటున అక్రమ ఇసుక రవాణా సాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ ఇసుక రవాణా జరుగకుండా, ట్రాక్టర్ డ్రైవర్‌లను వేగ నియంత్రణ పాటించేలా అవగాహన చేపట్టాలని అన్నారు. వ్యవసాయానికి ఉపయోగించే ట్రాక్టర్‌లు రోడ్డెక్కి కమర్షియల్‌గా ఇసుక రవాణా సాగిస్తున్నాయని రెవెన్యూ అధికారులు అట్టి వాటిని గుర్తించి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కోమల్ ప్రీత్ కౌర్‌కి బదిలీ వీడ్కోలు

*కాటారం, జూన్ 16, ప్రభాతవార్త*



జి/58 బెటాలియన్ సిఆర్‌పిఎఫ్ అధికారి కమాండింగ్‌గా విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ కమాండెంట్ కోమల్ ప్రీత్ కౌర్ కాటారం నుండి అస్సాం రాష్ట్రంలో గౌహతికి బదిలీ అయ్యారు. ఈసందర్భంగా సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. కోమల్ ప్రీత్ కౌర్ 2021నుండి ఇప్పిటి రవకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం(అడవిముత్తారం), కాటారంలో విధులు నిర్వర్తించారు. విధి నిర్వహణలో పాటు పలు సివిక్షన్, విద్యార్థులకు మోటీవేక్షన్ కార్యక్రమాల్లో చాలా ఆసక్తిగా పాల్గొనే వారని సిఆర్‌పిఎఫ్ సిబ్బంది తెలిపారు. 2023సంవత్సరం డిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడకలో నారీ శక్తి అనే శకటాన్ని ప్రదర్శించి పారా మిలటరీ బలగాలలో మహిళ సాధికారత ఔన్నత్యాన్ని వివరించారని తెలిపారు. అందుకుగాను ఉత్తమ కంటిన్జెంట్ ట్రోఫీని కూడా అందుకున్నారు. ఇక్కడి జిల్లా పోలీస్ యంత్రాంగంతో కలిసి ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడడంతో సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కోమల్ ప్రీత్ కౌర్ పాత్ర కూడా ఉందన్నారు. కేంద్ర పారా మిలటరీ అయిన సిఆర్‌పిఎఫ్‌లో మహిళా అధికారిగా విధులు నిర్వర్తించి చాలామందికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*గణపురం, జూన్ 16, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2004-05 సంవత్సరాల్లో పదోతరగతి కలిసి చదువుకున్న విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. 20ఏండ్ల తర్వాత కలవడంతో ఒకరికొకరు యోగక్షేమాలు అడుగుతూ అప్యాయంగా కలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని గురువులకు పాదాభివందనం చేసి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఆటపాటల మధ్య పూర్వ విద్యార్థుల సంబరాలు జరుపుకున్నారు. ఈవేడుకల్లో ఉపాధ్యాయులు రంగారెడ్డి, సతీష్, వీరయ్య, శ్రీనివాస్, జూమ్ నాయక్, సాంభయ్య, సంపత్, బాలరాజ్, సూర్య కుమారి, అరుణ, పూర్వ విద్యార్థులు ముత్యాల రమేష్, గుంటి నరేష్, గండు మహేందర్, జీడి రాజ్ కుమార్, మోరే కుమార్, రవీంద్రా చారి, రాజు ప్రకాష్, ఎర్రగళ్ల రాజు, యాకూబ్, స్రవంతి, రజిత, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## బైక్‌ను ఢీకొన్న లారీ..ఒకరు మృతి

**-రోధించిన కుటుంబ సభ్యులు**

*కాళేశ్వరం, జూన్ 16, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం బీరసాగర్ గ్రామం ఆదివాసి నాయకపోడ్ కులానికి చెందిన జైన మధునయ్య లారీ ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..బీరసాగర్ గ్రామానికి చెందిన జైన మధునయ్య వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉట్లపల్లి పోచమ్మ దర్శనం కోసం వెళ్లి దర్శన కార్యక్రమాలు ముగించుకొని మోటారు సైకిల్‌పై మధునయ్య ఇంటికి తిరిగి వస్తుండగా కాళేశ్వరం గ్రావిటి కెనాల్ వద్ద కాళేశ్వరం వైపు నుండి భూపాలపల్లి వెళ్తున్న టిఎస్23టి9242గల ఇసుక లారీ బైక్‌ను ఢీకొనగా మధునయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ చేరుకొని పంచనామ నిమిత్తం మృతదేహన్ని మహదేవపూర్ సామాజిక వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకొని బోరున విలపిస్తూ గుండెలు అవిసేలా రోదించడంతో పలువురిని కలిచి వేసింది. ప్రమాదానికి కారణమైన లారీని కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై భవాని సేన్ వెల్లడించారు.

## మంత్రి తుమ్మలను కలసిన ఎంఎల్ఎ జీఎస్సార్

*భూపాలపల్లి, జూన్16, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును శనివారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ లోని మినిష్టర్ క్వార్టర్స్ లో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజక వర్గంలోని చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. శాయంపేట చేనేత సహకార సంఘం దగ్గర నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేసి పెండింగ్ ఉన్న కార్మికుల బిల్లులను విడుదల చేయాలని కోరారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించి ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుటకు చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ఎంఎల్ఎ వెంట ఎన్ఎస్ఆర్ సంపత్‌రావు, గండ్ర సత్యనారాయణరెడ్డి, కిషన్‌రావు తదితరులు ఉన్నారు.

## నేడు కేటికే 1వ గనిలో ఐఎన్‌టియుసి బాయిబాట

*భూపాలపల్లి, జూన్16, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిలో సోమవారం ఉదయం 7 గంటలకు బాయి బాట కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య తెలిపారు. ఐఎన్‌టియుసి సెక్రటరి జనరల్ బి జనక్‌ప్రసాద్ ఆదేశాల మేరకు గని ఆవరణలో బాయి బాట కార్యక్రమం నిర్వహిస్తున్నందున కేంద్ర కమిటీ, బ్రాంచీ కమిటీ, ఫిట్ కమిటీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## లాభాల్లో 40 శాతం వాటా చెల్లించాలి

*భూపాలపల్లి, జూన్16, ప్రభాతవార్త*

సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన వాస్తవ లాభాల్లో నుండి కార్మికులకు 40 శాతం వాటా చెల్లించాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. 2022=23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ 67.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి రూ. 33200 వ్యాపారం చేసిందని, రూ. 2222 కోట్ల నికర లాభాలను అర్జించగా అందులో నుంచి కార్మికులకు 32 శాతం రూ. 711.18 కోట్లు పంపిణి చేసిందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 37 వేల కోట్లు టర్నోవర్ సాధించినందున కార్మికులకు 40 శాతం వాటాను కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి

*భూపాలపల్లి, జూన్16, ప్రభాతవార్త*

పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌బాద్‌లో ఆరు సంవత్సరాల బాలికపై జరిగిన అత్యాచార, హత్య ఘటన నిరసిస్తూ నిందితుని బొమ్మను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద దిష్టిబొమ్మను ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో దగ్ధం చేశారు. నిందితున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నాయకులు నేరేళ్ల జోసఫ్, పోతుల పవన్, పంగ మహేందర్, జడల రాజేశ్వరి, గోలి రాజేశ్వరి, రేవేల్లి రాధిక, కసరబోయిన ఓంకార్, మాతంగి దిలిప్, అరవింద్, రక్షిత తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహముత్తారం**

## అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

*కాటారం, జూన్ 16, ప్రభాతవార్త*



స్వయం కృషి స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపకులు కొట్టె సతీష్, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరి స్వామి యాదవ్‌లకు బహుజన సాహిత్య అకాడమి వారు వీరి సేవలను గుర్తించి జాతీయ సేవా రత్న అవార్డును ప్రధానం చేసినందుకు గాను ఆదివారం కాటారం మండలకేంద్రంలో జాతీయ బిసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ అధ్యక్షులు దుర్కి కుమార్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానింపజేశారు. కవ్వల శేఖర్, దుర్గం తిరుపతి, శ్రీధర్ రెడ్డి, మంత్రి లక్ష్మణ్, వీరముస్తి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత కొట్టె సతీష్‌కు ఘన సన్మానం

*కాటారం, జూన్ 16, ప్రభాతవార్త*



తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత కొట్టె సతీష్‌ను ఆదివారం ఘనంగా సన్మానింపజేశారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో సామాజిక సేవ రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను స్వయం కృషి స్వచ్ఛంధ సేవ సంస్థ ఫౌండర్ కొట్టె సతీష్‌ని మహనంది జాతీయ పురస్కారంతో తెలుగు సంస్కృతి సాహిత్య సేవా ట్రస్ట్, తెలంగాణ సంస్కృతి సాహిత్య బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ఘనంగా సత్కరించింది. ఈసందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ..చిన్న వయసులోనే సొంతంగా వ్యాపారం చేస్తూ, పలువురికి ఆపదలో ముందుండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కొట్టె సతీష్ చాలామంది యువతకు ఆదర్శం అని కొనియాడారు.

## త్రివేణి సంఘమంలో యువకుడు గల్లంతు

**-గాలింపు చర్యల్లో పాల్గొన్న ఎస్సై భవాని సేన్**

*కాళేశ్వరం, జూన్ 16, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో వరంగల్ పట్టణానికి చెందిన గరికపాటి అఖిల్(19) ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి దైవ దర్శనానికి శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర సన్నిదానానికి చేరుకొని త్రివేణి సంఘమ గోదావరి నదిలో కుటుంబ సభ్యులతో కలిసి పుణ్యస్నానాలు ఆచరిస్తుండగా అఖిల్ ప్రమాదవశాత్తు నదిలో పడి గల్లంతు అయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ వారి సిబ్బందితో హుటాహుటిన గోదావరి వద్దకు చేరుకొని యువకుడు గల్లంతైనా ప్రాంతంలో బోటు సహాయంతో స్వయంగా పరిశీలించారు. గోదావరిలో స్థానిక జాలరులకు ఎస్సై తగు సూచనలు చేశారు. యువకుడు లభ్యమయ్యే వరకు గాలింపు చర్యలు కొనసాగిస్తామని ఎస్సై భవాని సేన్ తెలిపారు. ఎస్సై వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

# అంతా కల్తీమయం...!

**మొదటి పేజి తరువాయి :**

సర్వం కల్తిమయమవుతున్న ఈ రోజుల్లో కొన్ని పదార్థాలైనా కల్తీ లేకుండా చేస్తారనే నమ్మకం ఉండేది.కొందరు అక్రమార్కులు ధనార్జన కోసం అడ్డ దారులు తొక్కుతూ..కేక్‌లు,స్వీట్లను సైతం కల్తీ చేస్తున్నారు.అలాంటి సంఘటనలే పరకాలలో పదుల సంఖ్యలో అధికారులచే అనుమతి లేకుండా కల్తీ తినుబండారాలు షాపులు వెలుగులోకి వచ్చాయి.

**కల్తీ కేక్‌లు తయారు చేస్తున్నారు....**

విశ్వసనీయ వర్గాల సమాచారంతో ఒక్క సారైనా దాడులు నిర్వహించకపోవడం ఆలోచించాల్సిందే.రసాయన రంగులు వాడుతూ.అపరిశుభ్ర వాతావరణంలో కేకులు తయారు చేస్తున్న విషయాన్ని గుర్తించిన గుర్తించలేకపోతు న్నారని, అసలు ఫుడ్ అండ్ సెఫ్టీ అధికారులు ఏం చేస్తున్నారనే ఆలోచన ప్రజల్లో గట్టిగా వినిపిస్తుంది.ఈ నెల 12న పాఠశాలలు ప్రారంభమయ్యాయి.ఈ తినుబండరాల మాఫియా కల్తీ కూల్ డ్రింకులు కల్తీ కురుకురే ప్యాకెట్లు, కల్తీ బిస్కెట్లు అన్నీ కల్తినే..ప్రతి షాప్‌లో కల్తీ పదార్థాలతో కలాకండ్,కోవా తదితర సీట్లను కూల్‌డ్రింక్స్‌ను పరకాల పట్టణంలో ఉన్న ప్రతి చోటకు తరలిస్తున్నారు.ఈ విషయం తెలిసిన అసలు అధికారులు పట్టించుకోవట్లేదు.దీనికి కారణం ప్రతినెల సంబంధిత అధికారులకు ఈ ముఠా సభ్యులు అందరూ కలిసి పెద్ద ఎత్తున ముడుపులు అందజేస్తారు అనే సమాచారం.ఇలాంటి కల్తీ తినుబండారాలు స్కూలు దగ్గర ఉన్న షాపులకు విక్రయిస్తూ ఉంటారు.అయితే వీటిని తిన్న వారంతా ఏదో ఒక అనారోగ్యానికి గురవుతున్నారని,ఇప్పటికైనా ఫుడ్ అండ్ సెఫ్టీ అధికారులు వెంటనే స్పందించి కల్తీ తినుబండారాలు విక్రయిస్తున్న యజ మానులపై వారి షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.




## ఆల్ ఇండియా నీట్ ఫలితాలలో మెరిసిన విద్య కుసుమం

నర్సంపేట, ప్రభాతవార్త



నర్సంపేట టౌన్ ఆదివారం దళితరత్న కల్లెపల్లి ప్రణయ్ దీప్ ఇంటి ఆవరణలో ఏబిఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఎంఎస్ఎఫ్, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇటీవల ఆలిండియా నెట్ ఫలితాలలో మెరిసిన విద్య కుసుమం నీట్ ర్యాంకు సాధించిన తొలి దళిత మాదిగ ఆణిముత్యం కళ్లెపల్లి ఉద్యమ కరుణదీప్ వివిధ సంఘాల నేతలు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో అభినందించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఏబిఎస్ఎఫ్ బోట్ల నరేష్ జిల్లా కార్యదర్శి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిద్దు పార్థసారథి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 2024 నీట్ పరీక్షలలో 24లక్షల విద్యార్థులు పరీక్షలో పాల్గొన్నారన్నారు.ఎంబిబిఎస్ ఆయుష్ బిడిఎస్లలో ప్రవేశాల కోసం నిర్వహించిన దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలలో కళ్లేపల్లి ఉద్యమ కరుణ దీప్ దళిత మాదిగ ఆణిముత్యం విద్య కుసుమం తొలి ప్రయత్నంలోనే ర్యాంకు సాధించిన సత్తా చాటుకుంది.ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు దళితరత్న కల్లేపల్లి ప్రణయ్ దీప్ సరిత దంపతుల పెద్ద కూతురు కల్లెపల్లి ఉద్యమ కరుణదీప్ ఎంబిబిఎస్ ఆయుష్ బీడిఎస్ కోర్సుల కొరకు నీట్ దేశవ్యాప్తంగా 2024 ప్రవేశ పరీక్షల్లో 720 మార్కులకు గాను 526 మార్కులతో ఆల్ ఇండియా ఎస్సీ కేటగిరిలో 499 ర్యాంకు మొదటి ప్రయత్నంలోనే సాధించింది.దీనితో మంచి మెడికల్ కాలేజీలో అడ్మిషన్ పొంది డాక్టర్ కాబోతున్నందున వారి తల్లిదండ్రులతో పాటు అన్ని విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఇరువురు స్నేహితులు శ్రేయోభిలాషులు వారి కూతురి పట్ల చాలా సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు చింతం సిద్ధు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సదిరం వినయ్, ఉషా కిరణ్, రవి, ప్రకాష్, విష్ణు కుమార్, శ్రీధర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరెళ్ళ చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని ఉరితీయాలి

నర్సంపేట, ప్రభాతవార్త

ఆరెళ్ళ చిన్నారిపై ఆత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని ఉరితీయాలని ఆదివారం ఏబిఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఎంఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థి నాయకులు బోట్ల నరేష్, గుర్రం అజయ్, దిడ్డి పార్థసారధి, సిద్దు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ కన్నపెల్లి గ్రామంలో ఇటీవల అర్థరాత్రి మిల్లులో తల్లి బిడ్డలు నిద్రిస్తున్న సమయంలో అభంశుభం తెలియని చిన్నారి అర్థరాత్రి పొలాల్లోకి తీసుకువెళ్లి అత్యాచారం చేసి హత్య చేసిన వ్యక్తిని బలరాంను ఉరితీయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంనీ ప్రజాపాలగానే నడిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి జరిగిన సంఘటనపై వెంటనే స్పందించిన దర్యాప్తుకు ఆదేశాలు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థి సంఘాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే అదే గ్రామంలో బలరాం బహిరంగగా ఉరితీయాలని ఐక్య విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నేతలు కావ్య, అనిత, రాణి, జ్యోస్న, సునీత, స్వప్న, మమత, మోహన్, రాధిక, కావ్య శ్రీ, భవిత, స్వప్న తదితరలు పాల్గొన్నారు.

**ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో...**

ఆరు సంవత్సరాల సహస్రను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుని బహిరంగంగా ఉరితీయాలని పాలక కవిత ఎన్ఎఫ్ఐడబ్ల్యూ భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు నర్సంపేట సిపిఐ కాలనీలో సహస్ర




అత్యాచారానికి నిరస తెలిపిన సంధర్భంగా పాలక కవిత మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఒక రైస్ మిల్లులో కూలి చేసుకొని జీవనం సాగిస్తున్న దంపతులు వాన గాలి దుమారం ఉండటం వల్ల కరెంట్ పోవడం వలన బయట గాడుపుకు పక్క వేసుకొని పడుకుంటే అమ్మాయిని ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించి ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకొని 25లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలని తీసుకురావాలని ఇలాంటి అత్యాచారాలు చేసిన వారిపై బహిరంగ ఉరిశిక్ష అమలు చేసు విధంగా చట్టాలను తీసుకొస్తే ఇకముందు ఇలాంటి చర్యలకు పాల్పడడానికి భయపడతారని అందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పాలక కవిత డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మమత, శైలజ, మంజుల, యశోద, అరుణ, పర్వీనా, దివ్య, అమూల్య, శారద తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఆగష్టు 15లోపు రూ.2లక్షల రుణమాఫీ : ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్

నెల్లికుదురు, జూన్ 16, ప్రభాతవార్త

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని,రైతులకు ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానం మేరకు వచ్చే ఆగష్టు 15లోపు రూ.2లక్షల రుణమాఫీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసితీరుతారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ అన్నారు.ఆదివారం రామన్నగూడెం స్టేజి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమంకోసం పనిచేస్తుందన్నారు.ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తూచతప్పక అమలు చేస్తుందని,ఇప్పటికే గృహలక్ష్మి పథకంతో ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,రూ.5వందలకే వంటగ్యాస్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలు చేయడం ప్రజలు చూస్తున్నారన్నారు.త్వరలో రైతులకు ఆగష్టు 15లోపు రూ.2లక్షల రుణమాఫీని ప్రభుత్వం చేసి తీరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్‌గౌడ్,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డీనేటర్ పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్,జిల్లా కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,పట్నంశెట్టి నాగరాజు,యాకసాయిలు,పులి వెంకన్న,వెన్నం క్రాంతి,మద్ది రాజేష్,గంగిడి ఎల్లారెడ్డి,ఆకుల కోంరెల్లీ,శ్రీశైలంతోపాటు పలువురు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్

### కాచికల్‌లో విశ్రాంతి ప్రాంగణం ఏర్పాటు

నెల్లికుదురు, జూన్ 16, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ అన్నారు.ఆదివారం మండలంలోని కాచికల్ గ్రామంలో డాక్టర్ లయన్ పూర్వ జిల్లా గవర్నర్ కుందూరు గీతారాజేందర్‌రెడ్డి దంపతుల 50వ వివాహ వార్షికోత్సం సందర్భంగా లయన్స్ క్లబ్ తొర్రూరు వారిచే నిర్మించిన విశ్రాంతి ప్రాంగణంను లయన్స్ క్లబ్ అధ్యక్షులు గంజి విజయపాల్‌రెడ్డి,లయన్ పూర్వ జిల్లా గవర్నర్ కుందూరి రాజేందర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...లయన్స్ క్లబ్ సేవలు ప్రజాయుత కార్యక్రమాలను గుర్తించి అవసరాలను తీర్చుతూ అంతర్జాతీయ స్థాయిలో లయన్స్ సేవలు విస్తరించి ఉన్నాయన్నారు.లయన్స్ క్లబ్‌లు చేస్తున్న సేవలను వెలకట్టలేనివన్నారు.వీటిలో ముఖ్యంగా ఉచితంగా ప్రజలకు కంటి చూపు పరీక్షలు,ఆఫరేషన్లు,కంటి అద్దాలు ఇవ్వడం,చెవిటి వారికి పరీక్షలు నిర్వహించి వారికి మిషన్లు అందించడం,రక్తధాన శిభిరాలను నిర్వహిండం తోపాటు అనేక కార్యక్రమాలు చేపడుతూ ముందుకు పోతు ప్రజల మన్ననలు పొందుతున్న అయన్స్ క్లబ్ సేవలు ఎల్లప్పుడు ప్రజల హృదయాల్లో



నిలిచిపోతాయన్నారు.ఈ రోజున కాచికల్ గ్రామంలో విశ్రాంతి ప్రాంగణం నిర్మించడం అభినందనీయమని,ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ వారిని అభినందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో లయన్ పూర్వ జిల్లా గవర్నర్ తమ్మెర లక్ష్మినర్సింహారావు,ఇట్టే దేవేందర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ గుగులోతు శ్రీనివాస్,మాజీ ఎంపిటీసి గుగులోతు ప్రకాష్,గట్టు సుధాకర్, గుండోజు వెంకన్న,తాతరబోయిన కుమార్,తరాల సందీఫ్,రెడ్డిబోయిన రవి, మద్దెల యాదగిరి,గట్టు ఉపేందర్,ఘనపురం వెంకన్న, రవీందర్‌రెడ్డిల తోపాటు పలువురు జిల్లా,మండల,యూత్ విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారాను గ్రామం నుండి తరిమేద్దాం

నెల్లికుదురు, జూన్ 16, ప్రభాతవార్త

నాటుసార తాగడం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్తున్నాయని,నాటుసారను గ్రామంలో అరికట్టుదామని ఇది గ్రామంలో ప్రతిఒక్కరికి సామాజిక బాద్యతగా గుర్తించి నిర్మూలనకు పాటుపడుదామని వరిపెల్లి అనీల్‌కుమార్ అన్నారు.మండలంలోని రాజులకొత్తపల్లి గ్రామంలో గ్రామ యువకులతో కలిసి గత 15రోజులుగా ప్రజలను అవగాహాణ కల్పిస్తూ చైతన్యం చేస్తున్నారు.కాగ ఆదివారం సంపూర్ణ నాటుసారను నిర్మూలిద్దామనే సంకల్పంతో స్థానిక పోలీసులు కిరణ్,శ్రీనివాస్,గ్రామ యువకులతో కలిసి గ్రామప్రజలకు అవగాహాణ కల్పించారు.



## నేడు విద్యుత్ సమస్యలపై ప్రజావాణి

దంతాలపల్లి, జూన్ 16, ప్రభాతవార్త



సబ్‌స్టేషన్ 33/11కెవి పరిధిలోని విద్యుత్ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమాన్ని నేడు స్థానిక సబ్‌స్టేషన్లో నిర్వహించనున్నట్లు ఏఈ మంగళపెల్లి ప్రవీణ్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ధరఖాస్తులు తీసుకోనున్నందున ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని సూచించారు.

# అండర్‌గ్రౌండ్ గనుల మూసివేతకు కుట్ర

### వేలం పాటల్లో సింగరేణి పాల్గొనాలి
### ఏఐటియుసి జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్

*భూపాలపల్లి, జూన్16, ప్రభాతవార్త*

సింగరేణి పరిశ్రమలోని అండర్‌గ్రౌండ్ గనులను నష్టాలతో చూపుతూ ఓసీల ద్వారా లాభాలు వస్తున్నాయని అట్టి గనులను మూసివేయటం కోసం కుట్ర చేస్తున్నారని, అట్టి కుట్రలను అడ్డుకుంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గని ఆవరణలో ఫిట్ సెక్రటరీ జి శ్రీనివాస్ అద్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో రాజ్‌కుమార్ మాట్లాడారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గెలిచిన అనతికాలంలో పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ వయోపరిమితిని 40 సంవత్సరాలకు పెంచటం జరిగిందన్నారు. గృహ నిర్మాణం కోసం వడ్డీ రుణమాఫీలో ఉన్న ఆంక్షలను ఎత్తివేయటంతో పాటు నూతన గనుల ఏర్పాటుకు కృషి జరుగుతుందన్నారు. గత కొంత కాలంగా కార్మిక కుటుంబాలు ఎదురుచూస్తున్న సొంతింటి కలను నిజం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభాల్లో 35 శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేస్తుందని, త్వరలో యాజమాన్యం నిర్ణయం తీసుకొని కార్మికులకు పంపిణీ చేయాలని కోరారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల విషయంలో వన్‌టైం సెటిల్‌మెంట్ కింద సరిచేయడానికి మెడికల్ బోర్డులో ఎటువంటి అవినీతి



అక్రమాలు జరగకుండా అందరిని అన్ఫిట్ అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. కొత్త గనుల వేలం పాటలో సింగరేణి సైతం పాల్గొని నూతన గనులను దక్కించు కోవాలని సూచించారు. అండం ౯గ్రౌండ్‌లో ఉన్న ఎస్‌డిఎల్ యంత్రాల కాలపరిమితి ముగిసినా ఇంకా వాటిని వినియోగించటం జరుగుతుందని, యంత్రాల పని తీరును మెరుగుపరచటం కోసం మెటేరియల్ తీసుకురావటంలో యాజ మాన్యం విఫలమైందన్నారు. సింగరేణి కార్మికుల సమస్య పరిష్కారంకు వారి సహకారం అవసరమని రాజ్‌కుమార్ వెల్లడించారు. ఈ సమావేశంలో బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, నాయకులు మాతంగి రాంచందర్, చంద్రమౌళి, సత్యనారాయణ, మనోజ్‌కుమార్, రాజన్న, హకీమ్, లక్ష్మణమూర్తి, శ్రీనివాస్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరాలకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి

### -ఎమ్మెల్యే నాగరాజు

*హసన్ పర్తి, ప్రభాతవార్త:*



నేటితరం పిల్లలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఎదగాలంటే క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపాడు. హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెలరోజుల పాటు నిర్వహించిన బాక్సింగ్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. నేటితరం పిల్లలు వారి తల్లిదండ్రులు విద్యార్థుల దశలో పిల్లలను క్రీడలకు దూరం చేసి బలవంతంగా చదువులను రుద్దుతున్నారని, దానితో పిల్లలు మానసికంగా శారీరకంగా చాలా బలహీనంగా తయారవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. 15 సంవత్సరాల వయసులో ఉన్న పిల్లలు నడవక ముందుకి అలసిపోతున్నారని, గంట సేపు చదవడంతో విసుకు చెందుతున్నారని, క్రీడలకు దూరం చేయడం వలన పిల్లలు సెల్ ఫోన్స్‌తో దగ్గరవుతున్నారని, దీన్ని గ్రహించి తల్లిదండ్రులు పిల్లలను ఏదో ఒక రకమైన క్రీడ వైపు ప్రత్సోహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించాడు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించి వాటి ద్వారా కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించాలని కోరారు. వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు అందజేశాడు. గ్రామానికి చెందిన పూర్వం బాక్సింగ్ క్రీడాకారులైన పోతరాజు రాజేందర్, శీలం పార్ధసారధి, పెద్దమ్మ నరసింహా రాములు, సేలం పృధ్వి రాజ్ తదితరులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. పెద్దమ్మ నరసింహా రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త శ్రీలం యాదగిరి, పోతరాజు ప్రభాకర్, శీలం రాజేశ్వరి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కనుపర్తి కిరణ్, వెంకటస్వామి, వింజమూరి వెంకటేశ్వర్లు, వింజమూరి రమణ, గొర్రె కిరణ్, మేకల ఆనంద్, తంగళ్ళపల్లి తిరుపతి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమైన సమస్యలు దృష్టికి తీసుకవస్తే పరిష్కారిస్తా

### -కార్యకర్తలతో మంత్రి పొన్నం ప్రభాకర్

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలతో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యలు లేని గ్రామాలుగా ఉండాలని కోరుకుంటూ అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీకి ఎల్కతుర్తి మండలం నుండి అత్యధికంగా ఓట్ల శాతం వచ్చిందని కార్యకర్తలతో గుర్తు చేశారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామాలలోనీ సమస్యలపై విస్తృత సమావేశం ఏర్పాటు చేసినట్లు ఈ సమావేశంలో గ్రామస్థాయి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు హాజరై మంత్రి పొన్నం ప్రభాకర్‌తో గ్రామంలో ఉన్న సమస్యలపై వారి దృష్టికి తీసుకువచ్చి రాత పూర్వకంగా మంత్రికి ఇచ్చారు. గ్రామాలలో ఇరిగేషన్ త్రాగునీరు, పాఠశాలలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్‌పై సమస్యలు ఉన్నట్లు కార్యకర్తలు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చినట్లు, అలాగే దామెర గ్రామంలో నాగుల చెరువు టు కొత్తపెల్లి వరకు మట్టి రోడ్ల వేయుటకు చింతలపల్లి నుండి దామెర వరకు డబుల్ రోడ్డు తదితర అంశాలపై దామెర కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి పాదానాలు మంత్రితో చర్చిం చినట్లు దామెర కార్య కర్తలు తెలిపారు. ఈ



కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసే నారెడ్డి, మాజీ అధ్యక్షులు సంతాజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, అక్తార్ అలీ, గోలి రాజేశ్వరరావు, కోదాడి ప్రభాకర్ రావు, గొర్రె మహేందర్, గోడిశాల నరేష్, రాజయ్య గౌడ్, శ్రీకాంత్, అంబాల శ్రీకాంత్, కాడారి రాజేందర్, డాక్టర్ రమేష్ బాబు, శీలం అనిల్ కుమార్, శనిగరం వెంకటేష్, పాక రమేష్, మధుకర్ గౌడ్, మండల కిసాన్ అధ్యక్షులు తిరుపతి, అంబాల స్వామి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ కార్య కర్తలు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ రోజున గోవధ జరగకూడదు

### గోవులు హిందువుల ఆరాధ్య దైవం
### హిందువుల మనోభావాలను కాపాడాలి
### బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

*ములుగు, జూన్ 16, ప్రభాతవార్త :*

బక్రీద్ పర్వదినాన ఎటువంటి గోవధా జరగకూడదని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ గోవులు హిందువుల ఆరాధ్య దైవమని, ముక్కోటి దేవుళ్లు గోవులో ఉంటాయని ప్రతి హిందువు గోమాతను పూజిస్తాడని అలాంటి గోవులను వదించడం అనేది నేరమని, కాబట్టి వదించకూడదని అన్నారు. హైకోర్టు కూడా ఎక్కడ గోవధ జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. అదే విధంగా హిందువుల పండుగలకు అనుమతులు తీసుకోవాలని చెప్పే అధికారులు కోర్టు చెప్పిన సూచనలను అన్య మతస్థులకు గోవధా చేయకూడదని ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు ఈ బక్రీద్ సందర్భంగా తగు చర్యలు తీసుకుని గోవులను రక్షించి హిందువుల మనోభావాలను కోరడం జరిగింది. ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టాలని లేనిచో హిందువుల అగ్రహానికి గురి కాక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షులు జినుకల కృష్టాకర్ రావు, బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి దొంతిరెడ్డి రవి రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఎల్కతుర్తి శ్రీహరి, బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షులు రాయంచు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్, జిల్లా కార్యదర్శి బోగిరి, రాకేష్, ప్రచారం కార్యదర్శి గొట్టి ముక్కుల నరేష్ శర్మ పాల్గొన్నారు.




## భద్రకాళిని దర్శించుకున్న వరంగల్ నూతన కలెక్టర్ సత్యశారధ

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీభద్రకాళి దేవస్థానాన్ని వరంగల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సత్యశారద దేవి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన సత్యశారధా దేవికి ఆలయ ఈవో శ్రీమతి శేషు, భారతి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీభద్రకాళి శేషులు పూర్ణకుంభం వేధ స్వస్తి మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం కలెక్టర్ శ్రీమతి సత్యశారదదేవికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీభద్రకాళి శేషు, వేదపండితులు ప్రదీప్‌కుమార్‌శర్మ, ముఖ్య అర్చకులు వెంకటనాగరాజ్‌శర్మ, అర్చకులు రమేష్‌శర్మలు మహాదాశీర్వ చనం జరిపి అమ్మవారిన శేష వస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

## హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.ప్రావీణ్య

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



హన్మకొండ కలెక్టర్ ఇంతకాలం బాధ్యలు నిర్వహించిన సిక్తా పట్నాయక్ నారాయణపేట జిల్లాకు బదిలీపై వెళ్లగా ఆ స్థానంలో పీ.ప్రావిణ్య, ఐఏఎస్ హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సముదాయ భవనానికి చేరుకోగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా(లోకల్ బాడీస్), వెంకట్‌రెడ్డి(రెవిన్యూ), డి.ఆర్‌వో వై.వి.గణేష్, పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

## కలెక్టర్‌ను కలిసిన డీవైఎస్ఓ

*సుబేదారి, ప్రభాతవార్త :*



హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి.ప్రావీణ్యను జిల్లా క్రీడలు, యువజన అధికారి (డీవైఎస్ఓ) గుగులోతు అశోక్ కుమార్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన జిల్లా కలెక్టర్

*ములుగు, జూన్ 16, ప్రభాతవార్త :*



పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క)ను ములుగు జిల్లా నూతన కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యే కార్యా లయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అంద జేశారు. ఈ సందర్భండా మంత్రి సీతక్క కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## విచారణ చేపట్టి న్యాయం చేయాలి

చెన్నారావుపేట, జూన్ 16, ప్రభాతవార్త



భూమి రిజిస్ట్రేషన్‌పై విచారణ చేపట్టి న్యాయం చేయాలంటూ చెన్నారావుపేట గ్రామానికి చెందిన చెలుకలపల్లి నర్సింహస్వామి పేర్కొన్నారు. గ్రామానికి చెందిన చెలుకలపల్లి నర్సయ్య గతంలో చనిపోగా అతనికి సంతానం లేకపోవడంతో తానే తలకొరివి పెట్టి అంత్య క్రియలు నిర్వహించారన్నారు. అతని పేరు మీద ఉన్న భూమి తనకు రావాల్సి ఉండగా తానే వారుసురాలిని అంటూ ముగ్ధుంపురం గ్రామానికి చెందిన నూనె ప్రమీల చెప్పుకుంటుందన్నారు. కాగా తనకు తెలియకుండానే నూనె ప్రమీల పేరు మీద భూమిని నమోదు చేయించి అట్టి భూమిని చెన్నారావుపేట గ్రామానికి చెందిన చెలుకలపల్లి రాజు అనే వ్యక్తి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడన్నారు. ఈ రిజిస్ట్రేషన్ సమయంలో అప్పటి రెవిన్యూ అధికారులు పూర్తి విచారణ చేయకుండానే రిజిస్ట్రేషన్ చేశారన్నారు. దీనిపై తమకు అనుమానాలు ఉన్నాయని తక్షణమే జిల్లా అధికారులు స్పందించి విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని బాధితుడు పేర్కొన్నారు.

## అంతర్జాతీయ మోసగాళ్ల ముఠా గుట్టురట్టు

### ఫైనాన్సియర్ ముసుగులో మోసం

పోచమ్మ మైదాన్, జూన్ 16, ప్రభాతవార్త

అంతర్జాతీయ మోసగాళ్ల ముఠా గుట్టును మట్టెవాడ పోలీసులు రట్టు చేశారు. భారీ మొత్తంలో ఖరీదైన వాహనాలను స్వాధీనం చేసుకుని ముఠా సభ్యులను అరెస్టు చేసినట్టు మట్టెవాడ సిఐ గోపి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ గోపి నేతృత్వంలో సబ్ ఇన్స్‌పెక్టర్ కుమార్ పోలీసులు సంయుక్తంగా స్వాధీన పరుచుకున్న వాహనాల వివరాలను ఆదివారం సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారీ మీడియాకు వివరించారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జెసిబి, ట్రిప్పర్, కారు, ప్రోలైనర్ లను ఫైనాన్షియర్ ముసుగులో తీసుకుని వాటిని ఇతరులకు, స్క్రాబ్ లేదా నెదర్లాండ్, సౌత్ ఆఫ్రికా, కంబోడియాలాంటి విదేశాలకు అమ్ముతున్న దశరథ్ గ్యాంగ్‌ను వరంగల్ మట్టెవాడ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. వరికుప్పల దశరథ అనే వ్యక్తి కూలి పనులు చేస్తుంటాడు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తుర్కలకుంట గ్రామానికి చెందిన వాడు. దుర్గం సందాన్, జేసిబి డ్రైవర్, పెద్దపల్లి జిల్లా , పాలకుర్తి మండలం, వసంత్ నగర్‌కు చెందిన వాడు. కౌశెట్టి రాకేష్, వృత్తి డ్రైవర్, మేడ్చల్ జిల్లా జగదీర్ గుట్ట మండలానికి చెందిన వాడు. మహ్మద్ జాబీర్, స్క్రాప్ బిజినెస్, సంతోష్ నగర్, ఓల్డు సిటీ, హైదరాబాద్‌వాసి, ఈ నలుగురు గత కొన్ని సంవత్సరాలుగా తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ మొత్తంలో సంపాదించాలని దురుద్దేశంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఆర్థిక ఇబ్బందులతో పెద్ద వాహనాలు అమ్మకానికి పెట్టుకున్న యాజమానుల నుంచి వాహనాలు కొని వాటికి సంబంధించి మిగతా ఫైనాన్స్ ఇఎంఐలు కడతామని నమ్మించి మోసపూరితంగా వాహనాలు తీసుకుని వాటిని ఇతరులకు, స్క్రాప్‌కు లేదా బొంబాయిలోని కొన్ని టీంల ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తుంటారు. గతంలో హైదరాబాద్‌లోని పోలీసులకు పట్టుబడి సుమారు 16 కేసుల్లో జైలుకి వెళ్లినప్పటికీ వారు విడుదలయ్యాక వారి పద్ధతి మార్చుకోకుండా మళ్లీ నేరాలకుపాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే 2023 నుంచి మళ్లీ తెలంగణలోని వరంగల్ మట్టెవాడ, నల్గొండ జిల్లా చింతపల్లి, మోకిలా, మహబూబ్‌నగర్‌లోని జడ్చర్ల, నాగర్ కరూనవల్‌లోని కల్వకుర్తి, రాచకొండ, కీసర పోలీసు స్టేషన్ల పరిధిలో మళ్లీ సుమారు నాలుగున్నర కోట్ల విలువైన వాహనాలను మోసపూరితంగా తీసుకుని వాటిని స్క్రాప్‌కు, నెదర్లాండ్, సౌత్ ఆఫ్రికా, కంబోడియాలాంటి దేశాలకు ఎగుమతి చేయగా ఆ నేరస్తులను మట్టెవాడ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నట్టు తెలిపారు.

**12 కేసులు, 23 వాహనాలు గుర్తింపు**

ఈ కేసులో నేరస్తులను పట్టుకోవడానికి ప్రతిభ కనబరిచిన మట్టెవాడ ఇన్స్‌పెక్టర్, సబ్ ఇన్స్‌పెక్టర్ కె.కుమార్, క్రైం టీం హెచ్‌సి రవీందర్, పిసిల ఆలీ, విజయకాంత్, హరికాంత్, జి. రాజేందర్, శివ, టెక్నికల్ టీం సల్మాన్‌లను వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారీ అభినందించారు.

**గుర్తించిన వాహనాల వివరాలు..**

ఇన్నోవా కారు, టిఎస్ 10, ఇయు 1144, విలువ 30 లక్షలు, స్విఫ్ట్ డిజైర్ టిఎస్ 08, యుజి 1339, పది లక్షలు, స్విఫ్ట్ డిజైర్ టిఎస్ 12 యుబి, 7894, పది లక్షలు, స్విఫ్ట్ డిజైర్ టిఎస్ 08, యుఇ, 8812, పది లక్షలు నిందితులను ఆదివారం తెల్లవారు జామున 2 గంటలకు నగరంలోని హనుమాన్ జంక్షన్ వద్ద పట్టుకుని హైదరాబాద్‌లో వాహనాలను స్వాధీనం చేసుకుని తిరిగి మధ్యాహ్ననం 12 గంటలకు పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చినట్టు పోలీసులు తెలిపారు.

## త్వరలోనే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500మంజూరు

### -నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్,జూన్16,ప్రభాతవార్త



రాష్ట్రంలో త్వరలోనే మహాలక్ష్మి పథకం కింద తెల్లరేషన్‌కార్డులు ఉన్న మహిళలకు రూ.2500 మంజూరి చేయనున్నట్లు మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబాకర్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన మొదటి వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలను అమలు చేశామన్నారు. రాబోయే రోజుల్లో మహిళలకు మహాలక్ష్మి పథకం కింద రూ.2500అందజేస్తామన్నారు. అదేవిధంగా ఆదివారం నుండి నూతన క్యాంపు కార్యాలయం నుండి అన్ని కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. 20మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, తహశీల్దారు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గిరిజన బాలిక మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

### -గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు కిషన్‌నాయక్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్16,ప్రభాతవార్త



ఇటీవల హైద్రాబాద్‌లో గిరిజన బిడ్డ బానోత్ వసంత మృతిపై సిబిఐ చేత సమగ్ర విచారణ చేపట్టాలని గిరిజన సామాజిక వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కోర్టుసెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటన జరిగి రెండు,మూడు రోజులు అవుతున్నా ఇంత వరకు పోలీస్ యంత్రాంగం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. బ్రతుకుదెరువు కోసం ఎల్లంపేట నుండి మియాపూర్‌కు వలస వెళ్లారన్నారు. హత్యచేసిన వారిని గుర్తించడంలో పోలీస్ యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. వెంటనే వసంత హత్యపై సమగ్ర విచారణ చేపట్టి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ దుడ్డెల రామ్మూర్తి, నాయకులు గుంజె హన్మంతు, వీరన్న, శ్రీనివాస్, ప్రభాకర్, అంబరీష్, బిచ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మరణిస్తే 20లక్షల ఎక్స్‌గ్రెషియా ఇవ్వాలి

మహబూబాబాద్,జూన్16,ప్రభాతవార్త

సమగ్ర శిక్ష ద్వారా గత 15సంవత్సరాలుగా విద్యాశాఖలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని వారి కుటుంబలో ఎవరైనా మరణిస్తే రూ.20లక్షల ఎక్స్‌గ్రెషియా అందజేయాలని ఎస్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లాలోని పెనుబల్లిలో మరణించిన సిఆర్‌పి దాసు చిత్రపటానికి స్థానిక కోర్టు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని మోసం చేశారన్నారు. నూతన ప్రభుత్వమైన తమను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## అత్యాచార నిందితులను ఉరితీయాలి

నల్లబెల్లి, జూన్ 16, ప్రభాతవార్త



ఆరు సంవత్సరాల బాలికను తల్లిదగ్గరి నుండి అపహరించి అత్యాచారం చేసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు బహిరంగంగా ఉరితీయాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఈ ఆగాయిత్యానికి నిరసనగా బాలిక చిత్రపటానికి పూలమాల వేయడంతో పాటు కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ సవ్యసమాజం సిగ్గుపడేలా పెద్దపల్లి జిల్లా సుల్తానబాద్ కన్నెపల్లి గ్రామంలో ఇటీవల అర్ధరాత్రి ఓ రైస్‌మిల్‌లో తల్లి, ఆరేళ్ల కూతురు నిద్రిస్తున్న క్రమంలో ఆ ఆరేళ్ల చిన్నారిని అర్ధరాత్రి పొలాల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేయడంతో పాటు హత్యచేయడం బాదాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు పాల్పడిన బలరామ్ అనే నింధితున్ని కఠినంగా శిక్షించడంతో పాటు అదే క్రమంలో బహిరంగంగా ఉరితీయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ఈ సంఘటనపై వెంటనే స్పందించి దర్యాప్తుకు ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. విద్యార్థి సంఘాల తరుపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్య ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదరి బొట్ల నరేష్, విద్యార్థి సంఘాల నేతలు, కావ్య, రమేష్, చిన్న, కిషోర్, రాకేష్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన ఆదర్శకాలనీవాసులు

చెన్నారావుపేట, జూన్ 16, ప్రభాతవార్త



మండల కేంద్రం కుండె సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బాధిత కుటుంబానికి ఆదర్శకాలనీవాసులు రూ.11వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో పలువురికి ఆదర్శంగా ఉంటూ ఎవరైనా ఆదపలో ఉంటే ఆదుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కాలనీలో ఎవరైనా మరణిస్తే తక్షణ సహాయంగా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఎంతో చేదోడు వాదోడుగా ఉంటూ అందరం ఐక్యంగా ఉండి కష్టసుఖాల్లో పాలుపంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన కమిషనర్

పోచమ్మ మైదాన్, జూన్ 16, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సత్యశారద దేవిని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరువురు గ్రేటర్ వరంగల్ అభివృద్ధితో పాటు పలు అంశాలపై చర్చించారు.

# దేశంలో కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజలకు సమన్యాయం

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

దేశంలో కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజలకు సమన్యాయం జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్‌లో రెండు రోజుల పాటు కొనసాగిన సిపిఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. నాడు యూపిఏ హయాంలో వామపక్షాల మద్దతు ఉండడం వల్లనే నాడు ఉపాధిహామి అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కుచట్టం తీసుకొని వచ్చారని అన్నారు. దేశంలో గడిచిన పదేళ్ల



పాలనలో నరేంద్రమోడి ప్రభుత్వం ఏ ఒక్కటీ కూడా ప్రజలకు ఉపయోపగే సంక్షేమ కార్యక్రమం చేపట్టలేదని అన్నారు. దేశ ప్రజల సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు, బడా కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేశారని అన్నారు. మతం, కులం పేరుతో ప్రజలను విడదీసి రాజకీయ లబ్ధిపొందేందుకు బిజెపి ప్రయత్నం చేసిందని రాముని పేరుతో రాజకీయాలు నెరిపిందని అన్నారు. అయినప్పటికి దేశ ప్రజలు గత లోక్‌సభ ఎన్నికల్లో మోడీ మత రాజకీయాలను తిరస్కరించి గుణపాఠం చెప్పారని అన్నారు. ఇప్పటికైనా ప్రజల బిజెపి మత రాజకీయాలకు దూరంగా ఉండి ప్రజల కోసం పోరాటం చేసే కమ్యూనిస్టులను ఆధరించాలని కోరారు. శిక్షణా తరగతుల ద్వారా పొందిన చైతన్యంతో సీపీఐ కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ ముగింపు కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్‌గా ఆదరి శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు మండ సదాలక్ష్మి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి, జక్కురాజుగౌడ్, వేల్పుల సాంగపాణి, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి, మాలోతు శంకర్, ధర్ముల రామ్మూర్తి బట్టు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్పుకు శోధక శక్తి వర్గ పోరాటాలే

**సీపీఎం రాష్ట్ర నాయకులు వెంకటేష్**

*భూపాలపల్లి, జూన్16, ప్రభాతవార్త*

సమాజ మార్పుకు శోధక శక్తి వర్గ పోరాటాలే అని సీపీఎం రాష్ట్ర నాయకులు జె వెంకటేష్ అన్నారు. సీపీఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆద్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా హాజరైన వెంకటేష్ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. సమాజ మార్పుకు వర్గ పోరాటాలే కారణమని, బానిసలు బానిస యజమానుల మీద తిరుగుబాటు చేసి కొత్త సమాజంను ఏర్పాటు చేయాలని అన్నారు. పెట్టుబడిదారులు భూస్వాములు బాగా పెరిగిపోతున్నారని, వీరంతా బడా విదేశీ సామ్రాజ్యవాదులతో




చేతులు కలుపుతున్నారని అన్నారు. ఈ క్రమంలో పేద ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. పెట్టుబడిదారులకు రాయితీలు కల్పిస్తూ పేదలకు మాత్రం అధిక పన్నులు వేస్తూ, నిత్యావసర సరుకుల ధరలను గననీయంగా పెంచుతున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పధకాలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని, ఉచిత విద్య, ఆరోగ్యం అందటం లేదన్నారు. ప్రవేట్ పేరుతో పాఠశాలలో, ఆసుపత్రులు ఇలా అనేక వస్తూ పేదలను దోపిడి చేస్తూన్నాయన్నారు. రాబోయే కాలంలో సోషలిజం తీసుకురావటానికి పోరాట ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బందు సాయిలు, గుర్రం దేవేందర్, వెలిశెట్టి రాజయ్య, శ్రీకాంత్, ఆకుదారి రమేష్, గడప శేఖర్, మేకల మహేందర్, సిహెచ్ రవికుమార్, వంగాల విజయలక్ష్మి, కొండపాక రజనీ తదితరులు పాల్గొన్నారు.

# 19న జరిగే మౌన ప్రదర్శనను విజయవంతం చేయండి

**-టిజిఎస్ఆర్‌టిసిఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న**



*ప్రభాతవార్త-బాలసముద్రం:*

ఈ నెల 19న మధ్యాహ్నం ఒంటిగంట నుండి మూడు గంటల వరకు హైదరాబాద్ ఎంజీబీఎస్ బస్ స్టేషన్‌లో గాంధీ విగ్రహం వద్ద జరిగే మౌన ప్రదర్శనను రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి కార్మికులు అత్యధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న కార్మికులను కోరారు. ఈ సందర్భంగాన్ని పురస్కరించుకొని ఈదురు వెంకన్న 2013 పిఆర్‌సికి సంబంధించిన 50 శాతం బాండ్ డబ్బులు తక్షణమే కార్మికులందరికి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 19లోపు బాండ్ డబ్బులు ఇవ్వని పక్షంలో 19వ తేదిన ఎంజీబీఎస్ గాంధీ విగ్రహం వద్ద మౌన ప్రదర్శన జరుపుతున్నామని, మేనేజ్మెంట్, ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన నగర మేయర్

*పోచమ్మ మైదాన్, జూన్ 16, ప్రభాతవార్త*

మహానగరంలోని ముస్లిం సోదర, సోదరీమణులకు నగర మేయర్ గుండు సుధరాణి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తున్నదని తెలిపారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. తమకు ఉన్నదాంట్లోనే ఇతరులకు పంచిపెట్టాలనే దాతృత్వం మరోటి లేదనే స్ఫూర్తిని చాటి చెపుతోందన్నారు. బక్రీద్‌ను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని , ముస్లిం ప్రజలంతా సంతోషంగా ఉండాలని మేయర్ ఆకాంక్షించారు.

# అక్రమంగా తరలిస్తున్న గోవులను కాపాడిన గోప్రేమికులు

*పోచమ్మ మైదాన్, జూన్ 16, ప్రభాతవార్త*



వరంగల్ మహానగరంలో ఆదివారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా గోవులను వరంగల్‌లోని బట్టల బజార్ నుంచి వెంకటేశ్వర స్వామి ప్రాంతానికి రెండు దూడలను తరుముతుండగా వాటిని అనుసరించి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వాటిని పట్టుకునేందుకు ప్రయత్నించగా స్థానికులు 24వడివిజన్ అధ్యక్షులు పి. శివరాజ్‌కు సమాచారం అందించారు. దీంతో ఆ గుర్తు తెలియని వ్యక్తులు స్థానికులకు చూసి పారి పోయారు. అనంతరం ఆ దూడలను హంటర్‌రోడ్డులో ఉన్న శాయింపేటలోని శ్రీలక్ష్మి నర్సింహాస్వామి దేవస్థానం గోశాలలో అప్పగించారు. ఈ సందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ గోవులను అక్రమంగా తరలించడం, గోవధ చట్టరీత్యా నేరమని వాటిని పూజించాలే తప్ప వాటికి హాని చేయకూడదని అన్నారు. పశువులను అక్రమంగా తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.




# చుట్టు పక్కల వర్షం...పరకాలలో ఉష్ణం

**-అలమటిస్తున్న జనం**

*పరకాల-ప్రభాతవార్త:*

వర్షాకాలం మొదలై రెండు కార్తెలు గడిచిపోతున్నాయి. నైరుతి రుతుపవనాలు రాష్ట్రమంతా వ్యాపించాయనేది వాతావరణ శాఖ ప్రకటన. పరకాల చుట్టూ పక్కల ప్రాంతంలో వర్షిస్తున్న వర్షంతో రహదారులు జలమయమై పోతున్నాయి. అలాంటిది మరొకరు మాత్రం ఉష్ణం ఉగ్రరూపం చూపిస్తోంది. ఊపిరి సలపనివ్వని ఉష్ణోగ్రతల మధ్య జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎన్నాళ్ళని దాక్కుంటావే పైన అంటూ జనం వర్షం పాట పాడుకుంటున్నారు. రోహిణి కార్తెలో చుట్టంలా ఒక్కపూట వచ్చి చూసి వెళ్లిపోయిన వాన ఇప్పటికీ జాడ లేకుండాపోయింది. రెండు రోజుల క్రితం ఈదురు గాలులతో గర్జించిన మేఘాలు ఈత చెట్టు మీద పిడుగు పడేసి పోయాయి. ఇప్పటికీ రైతులు సేద్యం కోసం సిద్దమై ఉన్నారు. ముందస్తుగా విత్తనాలు పెద్ద ఎత్తున వారు క్షభకు గురవుతున్నారు. చాలామంది రైతులు విత్తనాలు ఖరీదు చేసుకొని ఆధన కోసం నిరీక్షిస్తున్నారు. పరకాల ప్రాంతంలో వర్షాలు కురవకపోవడంతో ఈ ప్రాంత ప్రజలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నీట్ మళ్లీ నిర్వహించాలి... బాధ్యులను శిక్షించాలి

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు గోవింద రవీందర్**

*పరకాల, జూన్ 16, ప్రభాతవార్త*

నీట్ పరీక్షా పత్రాల లీకేజీ కేసులోని బాధ్యులను శిక్షించాలని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం తిరిగి పరీక్ష నిర్వహించాలని పరకాల కాంగ్రెస్ పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు గోవింద రవీందర్ డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న సాల్వార్ గ్యాంగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఆందోళన విద్యార్థి సంఘాలపై పోలీసులు లాటి చార్జీ చేయడం ప్రభుత్వం చేతగాని తనగానికి నిదర్శనమని విమర్శించారు. ఒక్కొక్క ప్రశ్నాపత్రాన్ని రూ. 30లక్షలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న దళారుల పాలిట కఠిన చర్యలు లేకపోవడంతో ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం కొనసాగుతోందని ఆయన దుయ్యబట్టారు. కాగా పరీక్షను తిరిగి నిర్వహించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటవేయాలని రవీందర్ డిమాండ్ చేశారు.

# యోగ, ధాన్య శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

*పరకాల, జూన్ 16, ప్రభాతవార్త*



పరకాల, పట్టణంలో పతాంజలి ఆధ్వర్యంలో యోగా, ధాన్య, మానసిక ఆరోగ్య అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పతాంజలి జిల్లా ట్రస్ట్ అధ్యక్షుడు జితేందర్ జీ. కొలుగూరి రాజేశ్వరరావు కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో నిర్వహిస్తున్న యోగా ధ్యానం చేయాలని నినాదంతో ఆసనాలు, ప్రాణామయం, ముద్రలు తదితర కార్యక్రమాలు అందిస్తున్నారని తెలిపారు. యోగా అపారమైన ప్రయోజనం అనుభూతి చెందడానికి, ప్రతి ఒక్కరికి అరుదైన, ప్రత్యేకమైన ఆసనం నుండి ధాన్యం వరకు, శాంతి, ఆనందం, ఉన్నత శ్రేయస్సు పొందడానికి శిక్షన తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా రాహూల్ శర్మ బాధ్యతల స్వీకరణ

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కలెక్టర్‌గా రాహూల్ శర్మ పదవి బాధ్యతలను ఆదివారం ఉదయం చేపట్టారు. ఈసందర్భంగా అందరితో కలెక్టర్ రాహూల్ శర్మ మాట్లాడారు. టీం వర్క్‌గా పని చేసి ప్రభుత్వ ప్రాధా న్యతలను, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తామని కలెక్టర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్‌ల బదిలీల నేపథ్యంలో వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పని చేస్తున్న 2017బ్యాచ్‌కి చెందిన రాహూల్ శర్మను ప్రభుత్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేస్తూ ఉత్త ర్వులు జారీ చేసింది. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ ఆది వారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం అన్ని శాఖల జిల్లా అధికారులు కలెక్టర్‌కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అన్ని శాఖల జిల్లా అధికారులు ఆయా శాఖకు సంబంధించిన నివేదికలు అందజేయాలని తెలిపారు. త్వరలో శాఖల వారిగా సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. అందరం సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధిలో మోడల్‌గా నిలిపేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కలెక్టర్ రాహూల్ శర్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేప డుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అట్టడుగు వర్గాల ప్రజలకు చేరువ చేస్తామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా



చర్యలు చేపడుతామని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు అందరం పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధి.కారులు, ప్రజల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేదుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. సిరిసిల్లలో అసిస్టెంట్ కలెక్టర్ గాను, నల్గొండ, వికారా బాద్ జిల్లాల్లో అదనపు కలెక్టర్‌గా పని చేశానని, వికారాబాద్ నుండి కలెక్టర్‌గా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన నూతన కలెక్టర్ టి.ఎస్ దివాకర

## సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేస్తా

*ములుగు, జూన్ 16, ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయడానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. కలెక్టర్ ఛాంబర్ లో నూతన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ జిల్లా అధికారులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో దివాకర్ టిఎస్ పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జీ, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. త్వరలో శాఖలు వారిగా సమీక్ష నిర్వహిస్తానని, జిల్లా అధికారులు సమన్వయంతో ములుగు జిల్లా అధికారుల సమన్వయంతో ములుగు జిల్లాలో అభివృద్ధి లో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా లోని అధికారులు నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడానికి కృషి చేయాలని



అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్య క్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, డిపిఆర్ఓ ఎండీ. రఫిక్, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, కలెక్టరేట్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన వరంగల్ కలెక్టర్ సత్య శారదాదేవి

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

వరంగల్ జిల్లా కలెక్టర్‌గా డాక్టర్ సత్య శారదదేవి ఆది వారం జిల్లా కలెక్టరేట్‌లో బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, డీపీఆర్‌వో అయూబ్ అలీ, డీఈఓ వాసంతి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, ఆర్డీవోలు సీతం దత్తు, కృష్ణవేణి, ఎల్‌డీఎం హవేలి రాజు, కలెక్టరేట్ ఏవోలు శ్రీకాంత్, అబిద్ అలీ, తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, ఫణికుమార్, మంజూల, చంద్రశేఖర్, నాయబ్ తహసీల్దార్లు, సిబ్బంది, తదితరులు కలెక్టర్‌ను కలిసి మొక్క లను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అధి కారులతో శాఖల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారంతో ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలో శాఖల వారీగా సమీక్షలు





నిర్వహిస్తామని చెప్పారు. జిల్లా అధికారుల సమన్వయంతో అభి వృద్ధిలో వరంగల్ జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు.

**భద్రకాళి అమ్మవారికి మొక్కులు..**

వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పదవీబాధ్యతలు చేపట్టిన సత్య శారదదేవి ఆదివారం భద్రకాళి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న కలెక్టర్‌ను అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

# ప్రజా సమస్యలు తీర్చేందుకే ముందుండాలి

## -ఈనెల 21 నుండి నియోజకవర్గం పర్యటిస్తా
## -ఎంపీ ఎలక్షన్‌ల మెజారిటీ కృషికి ప్రత్యేక ధన్యవాదాలు -మంత్రి పొన్నం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

ప్రజల అన్ని సమస్యలు తీర్చేందుకు కార్యకర్తలు ముందుండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంకు మాజీ ఉపసర్పంచ్ కొలుగురు రాజు మంత్రిని ఆహ్వానించగా హాజరై మంత్రి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కృషి చేసిన కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలైన తాగునీటి, సాగునీటి, రోడ్లు, కుల సంఘ భవనాలు, విద్యుత్, ఆరోగ్య, విద్య, పాఠశాల భవనాలు లాంటి అన్ని సమస్యలకు కార్యకర్తలు ముందుండి ప్రజా సమస్యలను తెలుసుకొని తీర్చేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈనెల 21 నుండి ప్రతిరోజు ఉదయం కాలినడకన రోజుకు 8 గ్రామాల చొప్పున ప్రజా సమస్యలు తెలుసుకుని అధికారుల ద్వారా తక్ష ణమే పరిష్క రించడానికి కార్యా చరణ మొద లుపెడ తామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు పరిష్క రిస్తామని రుణమాఫీ షెడ్యూల్ ప్రకారంగా విడుదల



చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ అశోక్, ముఖర్జీ, మాజీ ఎంపీపీ కోడూరి సరోజన, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కేతిరి లక్ష్మారెడ్డి, వైస్ ఎంపీపీ ఏఁజా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదర్ రవీందర్, మడిపలిన సదానందం, గుడి కందుల రాజు, వల్లెపు శ్రీను, మైనార్టీ సెల్ నాయకులు తకిల పాష తదితర అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగం సహనానికి ప్రతీక బక్రీద్

*మొదటి పేజీ తరువాయి :*

త్యాగం, సహనానికి ప్రతీకగా జరుపుకొనే బక్రీద్ (ఈద్-అల్-అదా) పండుగ సందర్భంగా జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రక టనలో శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈసంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త బోధనలను పాటిం చాలని, సాటివారిపై దయ, కరుణ చూపాలని, ఈ పండుగ విశ్వాసం, భక్తితో జీవించాలనే గప్పా



సందేశాన్నిస్తుందని, తమకు ఉన్నదాంట్లోనే ఇతరులకు పంచిపెట్టే దాతృత్వపు స్ఫూర్తిని మానవాళికి చాటి చెపుతుందని కలెక్టర్ తెలిపారు.

# పకడ్బందీ ఏర్పాట్లతో సివిల్స్ ప్రిలిమనరీ పరీక్షలు పూర్తి

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*



ఆదివారం యుపిఎస్సీ సెంట్రల్ అబ్జర్వర్ హరిహరరాథ్, టీఎస్ ఎస్పీడీసీఎల్‌సి నుండి వరుణ్‌రెడ్డి స్టేట్ స్పెషల్ అబ్జర్వర్‌తో కలిసి ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహిస్తున్న యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, శ్రీగాయతి డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, సీడీసీ డీమ్డ్ యూనివర్సిటీ డిల్లీ పబ్లిక్ స్కూల్, పింగిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల వడ్డెపల్లి, తాళ్ల పద్మాతి ఇంజనీరింగ్ కాలేజ్, న్యూసైన్స్ డిగ్రీఅండ్ పీజీ కళాశాల, ఎస్ఆర్ నేషనల్ హైస్కూల్, మాస్టర్ జీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల, పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల అధికారులతో మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని అన్నారు. అభ్యర్థులకు కల్పించిన వసతులపై అధికారులను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరీక్షకు మొత్తం 4730 మంది అభ్యర్థులకు గాను ఉదయం 2637 అంటే 55.75 శాతం, మధ్యాహ్నం 2614 అంటే 55.26 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లాలో యుపిఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష సజావుగా జరిగినట్లు తెలిపారు.


# నూతన ఎస్సైగా తిరుపతిరావు

*వెంకటాపురం(నూగూరు),జూన్16,ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా జరిగిన పోలీస్ బదిలీల్లో భాగంగా వెంకటాపురం నూతన ఎస్సైగా కోప్పుల తిరుపతిరావు నియామకం అయ్యారు అయన ఇంతకాలం విఆర్ విభాగంలో ఉండగా అయనకి పూర్తిస్తాయిలో ఇక్కడ భాధ్యతలు అప్పగించారు ఆదివారం నాడు అయన భాధ్యతలు స్వీకరించారు. ఈసంద ర్భంగా అయన మాట్లాడుతూ



పిర్యాదుదారులు నేరుగా పోలీస్‌స్టేషన్‌కి వచ్చి పిర్యాదు చేయవచ్చు అని భాదితులకి అండగా ఉంటాం అని శాంతి భద్ర ˊతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేదిలేదన్నారు.ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన ఎస్సై రేఖ అశోక్ బదిలీలో భాగంగా ములుగు విఆర్ విభాగంకి వెళ్ళారు ఇయనతో పాటు ఇక్కడ విధులు నిర్వ ర్తిస్తున్న సిఐ బండారి కుమార్ సైతం బదిలీ అయ్యారు అయన స్థానంలో నూతన సిఐగా ముత్యం రమేష్ నియ మితులు అయ్యారు అయన ఇక్కడ చార్జ్ తీసు తీసుకోవాల్సి ఉంది. నూతనం గా ఎస్సైగా బాధ్యతలు స్వీక రించిన తిరుపతి రావుకి పలువు అబి నంద నలు తెలిపారు.


**ప్రకటన:** నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్‌సోర్సింగ్ పద్దతిలో దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.

1.ఆఫీస్ సబార్డెంట్-8, పోస్టు కోసం అర్హత:
10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఏ ఆఫీసులో అయినా రెండు సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలి.

2.డాటా ఎంట్రీ ఆపరేటర్:10 పోస్టు కోసం అర్హత:
ప్రభుత్వం గుర్తింపు పొందిన సంస్థ నుండి డిగ్రీ కలిగి ఉండాలి. పీజీడీసీఏ కంప్యూటర్‌లో అనుభం కలిగి ఉండాలి. ఏదైనా సంస్థలో ఐదు సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలి.

3.రికార్డు అసిస్టెంట్-2, పోస్టుకోసం అర్హత:
డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి(డిప్లమా ఇన్ మెడికల్ రికార్డు) ఏదేని హాస్పిటల్‌లో ఐదు సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలి.

అప్లికేషన్ తేది:17-06-2024 నుండి 19-06-2024, సమయం:5:00 లోపు దరఖాస్తు అందజేగలరు.

**నవోదయ ఏజెన్సీ**
అడ్రస్: భారతి పెట్రోల్ పంప్ ఎదురుగా వరంగల్ రోడ్డు సెల్: 9652313276

## వైశ్య లైమ్‌లైట్ అవార్డు అందుకున్న గందే వేణు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



వైశ్య లైమ్‌లైట్ అవార్డు-2024లను శనివారం రాత్రి హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని స్థానిక జీఆర్ఎస్ కన్వెన్షన్‌లో అట్టహాసంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి రెండు రాష్ట్రాలకు సంబంధించిన మోస్ట్ పాపులర్ వైశ్యమెన్ అవార్డుకు 40మంది పోటీ చేయగా వారిలో మన జనగామ జిల్లాకేంద్రానికి చెందిన ప్రముఖ వైశ్య సంఘం నాయకుడు గందే వేణు మూడవ ర్యాంకులో అవార్డు అందుకున్నారు. కాగా, ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీధర్‌బాబు, ఉప్పల శ్రీనివాస్ హాజరై మూడవ స్థానంలో అవార్డు అందుకున్న గందే వేణుకు వైశ్య లైమ్‌లైట్ అవార్డును అందచేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వేణు మాట్లాడుతూ రెండు రాష్ట్రాలకు సంబంధించి వైశ్య లైమ్‌లైట్ అవార్డులో తనకు మూడవస్థానంలో ఉంచిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో జనగామ వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

జనగామ టౌన్, జూన్ 16 ప్రభాతవార్త :



వాసవిక్లబ్ గెలాక్సి జనగామ, వాసవిక్లబ్ అనిత గెలాక్సి జనగామ వారి ఆధ్వర్యంలో డౌన్ టు డేస్ ప్రోగ్రాం ద్వారా ఆదివారం 40మంది విద్యార్థులకు 200నోట్‌బుక్స్ అందించారు. అదేవిధంగా ఇద్దరు పోలీస్‌శాఖకు చెందిన కానిస్టేబుళ్లకు సత్కారం చేశారు. కాగా, సామ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేయగా బజ్జూరి వెంకటేశ్వర్లు పావని పండ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్, గెలాక్సీ క్లబ్‌లో 20మంది కొత్త సభ్యులను చేర్పించుకోవడం జరిగిందని క్లబ్ సభ్యులు తెలిపారు. అదేవిధంగా పూసనాల శ్రీవల్లి అవయవదానానికి ఒప్పంద పత్రాన్ని అంగీకరించి ఒప్పంద పత్రం అందించినట్లు, వాసవిమాత ఆలయానికి విరాళం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను వాసవిక్లబ్ పెద్దలు, చైర్మన్ శుభోద్ గుప్తా అభినందించారు. అలాగే కార్యక్రమాలు నిర్వహించిన క్లబ్ అధ్యక్షులు బస్సు సిద్దేశ్వర, పూసనాల శ్రీవల్లి ని క్లబ్‌సభ్యులు, వాసవిక్లబ్‌పెద్దలు జోన్ చైర్మన్‌ఐత శ్రీకాంత్ అభినందించారు.

## ఎస్సీకమిటీ హాల్ మంజూరుకోసం ఎంపీకి వినతి

రఘునాథపల్లి, జూన్ 16 ప్రభాతవార్త :

పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యను రఘునాథపల్లి మండల మహిళా ప్రధాన కార్యదర్శి ఆరూరి గంగ ఆదివారం ఎంపీ కడియం కావ్యను మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా మండెలగూడెం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఎస్సీ కమ్యూనిటీహాల్ మంజూరు చేయాలని ఎంపీ కావ్యకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఎంపీ సానుకూలంగా స్పందించారని గంగ తెలిపారు.



## రాజవరం శివారులో పీడీఎస్ బియ్యం పట్టుకున్న పోలీసులు

చిల్పూర్, జూన్ 16 ప్రభాతవార్త :



చిల్పూరు మండలం రాజవరం గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్నటువంటి పీడీఎస్ బియ్యంను పోలీసులు పట్టుకున్నారు. సంఘటనకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజవరం గ్రామానికి చెందిన మొటం జంపయ్య, మొటం రాజశేఖర్ ఇద్దరు గ్రామ చివరిలో ఒక డేరా మాదిరిగా వేసి స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్ మండలంలోని గ్రామాలలో రూ.9లకు కిలో చొప్పున పీడీఎస్ బియనయంకొనుగోలు చేసి నిల్వ చేయడం జరిగిందని, ఆదివారం ఏపీ 21 టీడబ్ల్యు6369 నంబరుగల భారీ వాహనంలో పదిటన్నుల 885కిలోలు రూ.2,83,010విలువైన పీడీఎస్ బియ్యంను తరలిస్తుండగా పోలీసులు పట్టుకోవడ జరిగిందన్నారు. లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించి సంబంధిత ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్యం రాజేందర్ తెలిపారు. పీడీఎస్ బియ్యం పట్టుకున్నవారిలో కానిస్టేబుల్ వీరన్న, యాదగిరి ఇతర పోలీస్‌సిబ్బంది ఉన్నట్లు తెలిపారు.

## ఫోటోగ్రాఫర్ల మండల నూతన కమిటీ ఎన్నిక

చిల్పూర్, జూన్ 16 ప్రభాతవార్త :



చిల్పూర్ మండల ఫోటోగ్రాఫర్స్ నూతన మండల కమిటీ మల్కాపూర్‌లో కెఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వరం ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి కర్ణాకటి నాగరాజు, జనార్దన్, నామ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చిల్పూర్ మండల కమిటీ నిర్వహించారు. మండల ఫోటోగ్రఫీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా లింగంపలిలన గ్రామానికిచెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ వద్దుల కుమార్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అకోజు పున్నం చందర్, ప్రధాన కార్యదర్శిగా అలుగు అశోక్, కార్యదర్శిగా ఎండి.ఖలీల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు అందుబాటులో ఉంటామని, కలిసి కట్టుగా ఉంటూ ఫోటోగ్రాఫర్లకు సహాయ పడుతామని ఈసందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పిట్టల రాకేష్, తాళ్లపల్లి ప్రసాద్, చారి, రంగురమేష్, భరత్, శ్రావణ్, ప్రసాద్, శేఖర్, సంతోష్ తదితర మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి ఎంపీ విజయోత్సవ సభలో సదానందంకు ఘనంగా సన్మానం

రఘునాథపల్లి, జూన్ 16 ప్రభాతవార్త :

మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో ఎల్‌బినగర్‌లోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన విజయోత్సవ సభలో పాల్గొన్న జనగామ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం ఈటెల రాజేందర్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. అదేసమయంలో సదానందం జన్మదినం ఆదివారం అని తెలిసిన ఈటెల రాజేందర్ నిండు సభలో బీజేపీ శ్రేణుల సమక్షంలో సదానందంతో కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ మిత్ర బృందం వేముల రమేష్, యామంకి కమలాకర్, అక్కిరెడ్డి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిల్పూర్, జూన్ 16 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం మల్కాపూర్ పాఠశాలలో 1989-90సంవత్సరంలో చదువుకున్నటువంటి విద్యార్థులు చిలుకూరులోని వరలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం చేసుకున్నారు. 34సంవత్సరాల తరువాత కలుసుకొని ఒకరినొకరు వారి తీపిజ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం వారికి విద్యాబోధన అందించినటువంటి ఉపాధ్యాయులకు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో గనగోని రమేష్, నారగోని వెంకన్న, రాజశేఖర్, వైకుంఠం, వీరాజ్ రమేష్, రావుల కేదారి అధ్యక్షత వహించగా, ఉపాధ్యాయులు సింగారెడ్డి, లింగారెడ్డి, మాసిరెడ్డి, జనసేనరెడ్డి, వెంకటరమణారెడ్డి, పూర్వ విద్యార్థులు దేవిక, రేణుక, గొల్లపల్లి మంజుల, ఉమ, ధనలక్ష్మీతోపాటు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సోషియాలజీ విభాగంలో ఎల్లయ్యకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 16 ప్రభాతవార్త :



కేయూ సోషియాలజీ విభాగ పరిశోధకుడు మధుపాక ఎల్లయ్యకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ మధుపాక ఎల్లయ్య గౌతమ బుద్దాస్ టీచింగ్స్ అండ్ ఇట్స్ రిలెవెన్స్ టూ ది కాంటెంపరరీ ఇండియన్ సొసైటీ అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.రామానుజరావు పర్యవేక్షణలో పూర్తిచేశారు. తిమ్మాపురం గ్రామం ఖిలావరంగల్ మండలం వరంగల్ జిల్లాకు చెందిన డాక్టర్ మధుపాక ఎల్లయ్య ప్రస్తుతం బలపాల గ్రామం, కొరివి మండలం, మహబూబాబాద్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ మధుపాక ఎల్లయ్యను అభినందించారు.

## త్రీఫేజ్ కరెంటు ఏర్పాటుచేయాలి

**- ఎమ్మెల్యే పాయంను కలిసిన పోడు రైతులు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 :

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుండాల ఎంపీపీ ఆధ్వర్యంలో ముత్తారం గా్రమ పోడురైతులు ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి త్రీఫేజ్ కరెంటు ఏర్పాటు, సీసీరోడ్లు నిర్మించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

## పోడు సమస్యను పరిష్కరించాలి

**- ఎమ్మెల్యే పాయంను కలిసిన బీజీకొత్తూరు రైతులు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 :

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో అశ్వాపురం మండలం బీజీకొత్తూరు పోడు రైతులు కలిసి పోడుభూముల సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోడు రైతులు తదితరులు పాల్గొన్నారు.